# 'ఎందుకు?...'

నరసింహం 'మీరు కోరిన పాటలు' వింటున్నాడు.

తన కొడుకురాజు పెద్ద గొంతుకతో పాఠాల్ని వల్లె వేస్తున్నాడు.

రాజు ఎనిమిదో క్లాసు చదువుతున్నాడు

అరగంటసేపు పాటలు వినడంలో లీనమైపోయిన నరసింహం పాటలు ఐపోయింతర్వాత తన వంశోద్ధారకుడి లౌడ్‌స్పీకర్ విప్పించక పోవడంతో ఆ వేపు చూశాడు.

ఎనిమిదిన్నరకే ముసుగు తన్నేసిన పుత్రరత్నాన్ని చూసి మండిపడుతూ- "ఏరా! పరీక్షలవుతున్నాయ్యి కదా?"

అప్పుడే మంచంవేక్కేశావేం!? అరిచాడు.

ఆ అరుపుకి వులిక్కిపడి కళ్లువిప్పిన రాజు తండ్రి అంతర్యాన్ని గ్రహించి అన్నాడు. "అన్నీ వచ్చేసునాన్నా!"

"అన్ని పాఠాలు వచ్చేశా!?...." ఆశ్చర్యంగా-నమ్మలేనట్లుఅడిగాడు తను.

"ఆఁ, వచ్చేసు నాన్నా! ఆ ప్రశ్నలకు జవాబులు చూడకుండా రాసేయగల్ను!"

"పుస్తకంలోవున్న పాఠాలన్నింటికి జవాబులు చూడకుండా రాసేయగలవా!?...."

"అన్ని పాఠాల సంగతెందుకు నాన్నా!?...."

"మరి అన్ని పాఠాలు రాకుండే ఎలా!?...."

"అబ్బే, ఎందుకు! ఆ ప్రశ్నలకి జవాబులొస్తే చాలుకదా?"

"ఆప్రశ్నలంటే ఏ ప్రశ్నలురా!?.."

"అదే నాన్నా! మా స్కూలు మాస్టారిచ్చిన పది ప్రశ్నలు! ఆ ప్రశ్నలకి జవాబులు చూడకుండా రాసేయగలను"

"అంటే... రేపు పరీక్షలో రాబోయే ప్రశ్నలు మీకు ముందే చెప్పేశారా!?.."

"అవున్నానా! పబ్లిక్ పరీక్షకాదుగదా? ఎలాగూ ఫెయిలయే ప్రసక్తే లేదు, అటెండెన్సుంటే పాసై పోతాం. అందుకని అన్ని ప్రశ్నలు మాకు ముందే చెప్పేశారు"

'అలాంటప్పుడు - డిటెన్షన్ పద్ధతి లేనప్పుడు మరీ పరీక్షల తతంగంవెందుకో!?...." స్వగతంలా అనుకుంటూ ఆశ్చర్యపోయాడు నరసింహం.

—సుస్మితారమణమూర్తి


అభ్యుదయకు చందా పంపారా?! పంపండి.

రచనలకు:
YETUKURI PRASAD,
3-6-737/3,

చెక్కులు-M.Oల కోసం:
Y. VIJAYAKUMAR
3-5-911/B1,

HIMAYATNAGAR HYDERABAD-29.